**COMMUNIST PARTY OF INDIA (MARXIST)**

**ANDHRA PRADESH COMMITTEE**

H.No. 27-30-9, CPI(M) State Committee Office
Akulavari Street, Governor Pet, Vijayawada -2
☎ 0866 - 2577202, Fax: 0866 - 2577203
E-mail: cpimap@gmail.com

ప్రచురణార్థం/ప్రసారార్థం :

విజయవాడ,
తేది : 19 జూలై, 2023.

## అరెస్టులకు ఖండన

ఇంటర్మీడియట్ విద్యార్థుల సమస్యల పరిష్కారంకై ఆందోళన చేస్తున్న విద్యార్థి నాయకులను అరెస్టు చేయడాన్ని సిపిఐ(ఎం) రాష్ట్ర కమిటీ ఖండిస్తున్నది. విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాలు పంపిణీ, మధ్యాహ్న భోజన పథకం వర్తింపజేయాలని, ఖాళీగా ఉన్న అధ్యాపక పోస్టులను భర్తీ చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నది.

విద్యార్థుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాల్సిన ప్రభుత్వం నిర్బంధాన్ని ప్రయోగించి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్ష కార్యదర్శులు కె.ప్రసన్నకుమార్, ఎ.అశోక్, రాష్ట్ర సహాయ కార్యదర్శి వెంకటేశ్వరరావు, పరమేష్, రాష్ట్ర కమిటీ సభ్యులు సోమేశ్వరరావు, సూరిబాబు, బాలాజీ తదితర నాయకులను, విద్యార్థులను 46 మందిని అరెస్టు చేయడం గర్హనీయం.

రాష్ట్ర ప్రభుత్వం విద్యార్థుల న్యాయమైన కోర్కెలు పరిష్కరించాలని కోరుతున్నాను.

**(వి.శ్రీనివాసరావు)**
రాష్ట్ర కార్యదర్శి